నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | ఫిబ్రవరి 21, 2024 | www.navatelangana.com

'పది'లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ - మహబూబ్ నగర్



పదో తరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పది తరగతి చదివే విద్యార్థులను కోరారు. మంగళవారం మాడ్రెన్ హైస్కూల్‌లో పదవ తరగతి చదువు తున్న విద్యార్థులకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో సి డబ్ల్యూ సీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ చందర్ రెడ్డి సహకారంతో జిల్లా నాయకులతో కలిసి పది తరగతి పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు పరిక్ష ప్యాడ్‌లను అందించారు. అలాగే నోట్ బుక్స్ ను విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్తో కలిసి ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఉచితంగా పంపిణీ చేశారు.కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మణ్ నాయక్, మాజీ జెడ్పీటీసీ కె.శేఖర్ నాయక్, రాష్ట్ర నాయకులు రమేష్, జిల్లా అధ్యక్షుడుఅవేజ్, సత్యం నాయక్ ,నాయకులు సత్యం, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- బాలానగర్



నవాబుపేట్ మండలం చౌడూరు గ్రామం చాకలి బుచ్చయ్య(47) అనారోగ్యంతో మంగళ వారం మృతి చెందడంతో మృతికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల అంది ంచారు. కార్యక్రమంలో మొహమ్మద్ సబిల్, కొత్త గోల ఆంజనేయులు,చాకలి లక్ష్మీనారాయణ బీఆర్ ఎస్ నాయకులు,అభిమన్యుయువసేన సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్



నవతెలంగాణ- జడ్చర్ల

ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్ అన్నారు.జడ్చర్ల మండలంలోని అల్వాన్ పల్లి గ్రామ ఉపాధి పని ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి ఉపాధి కూలీలకు రోజు కూలి 800 రూ/లు ఇవ్వాలన్నారు. సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పించాలన్నారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు పేదలకు దక్కకుండా తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు.అనంతరం జడ్చర్ల మండలంలోని అల్వాన్ పల్లి గ్రామ ఉపాధి పని ప్రదేశాన్ని సందర్శించి ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకోగా ఉపాధి పనిముట్లు ఇవ్వడం లేదన్నారు. టెంటు సౌకర్యం లేదు. మంచినీటి సౌకర్యం లేదు. చిన్నపాటి దెబ్బలు తగిలిన మెడికల్ కిట్టు సౌకర్యం లేదు. గతంలో చేసిన పెండింగ్ బిల్లులతో పాటు పని ప్రారంభమై మూడు వారాలు అవుతున్న కూడా కూలి డబ్బులు ఇవ్వడం లేదన్నారు.ఉపాధి కూలీలకు 2023 సంవత్సరానికి సంబంధించిన పెండింగ్ కూలీ డబ్బులు ఇవ్వాలన్నారు. ఉపాధి కూలీలకు పనిముట్లు మెడికల్ కిట్టు మంచినీళ్ల సౌకర్యం ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాన్నారు. డ్రోన్ కెమెరాల సిస్టం రద్దు చేయాలి రోజు కూలి పెరిగిన ధరలకు అనుగుణంగా 800 రూపాయలు ఇవ్వాన్నారు. సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జడ్చర్ల మండల కార్యదర్శి ఈర్లపల్లి యాదయ్య,పాండు, మధు, శాంతయ్య ,నాగేష్ ,శోభ, మంజుల, బాలయ్య ,చెన్నయ్య ,రాజు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

తాగునీటికి ప్రజల ఇబ్బందులు



నవతెలంగాణ- హన్వాడ

మండలంలో నీ ఇబ్రహీంబాద్ తిరుమలగిరి ఫుల్ పోనిపల్లి గ్రామాలలో తాగునీటి సమస్య తో ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు మిషన్ భగీరథ నీరు రాక ఐదు రోజులవుతుంది గ్రామాల్లో తాగడానికి నీరు లేక వ్యవసాయ బోర్ల దగ్గర నీరు తీసుకువచ్చే పరిస్థితి నెలకొంది. కోయిల సాగర్ నుంచి పైప్ లైన్ ద్వారా గ్రామాలకు సాగునీరు సరఫరా అయ్యేది ఐదు రోజులుగా పైపులైన్లు లీకేజ్ వల్ల వాటిని బాగు చేసే క్రమంలో అలస్యమవుతున్నది గ్రామాలల్లో కనీసం స్నానాలకు నీరు లేక ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారు. సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుందన్నారు. గ్రామంలో నీటి సమస్య ఎవరికి తెలియజేయాలో ప్రజలకు అర్థమయ్యే పరిస్థితిలో లేదు ప్రజాప్రతినిధులు సర్పంచ్ ఉంటే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునేవారు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి ప్రజలకు అందించేవారు సర్పంచులు పోయిన కొద్ది రోజులకే ఇలాంటి పరిస్థితి నెలకొంటే వచ్చేది ఎండాకాలం ఎలాంటి పరిస్థితి ఏర్పడుతుందో ప్రజలు ఇప్పటినుండే చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వంలో బోరుబావులలో ఉన్న మోటార్లను తొలగించారన్నారు.నేడు నీటి సమస్య ఉండేది కాదని గ్రామ ప్రజలు కోరుతున్నారు ప్రత్యేక అధికారులు గ్రామాల్లో ఉన్న నీటి సమస్యను గుర్తించి వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని బోరుబావులలో మోటర్లు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం పలువురు మహబూబ్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహబూబ్ నగర్ ను అన్ని విధాలా విచ్ఛిన్నం చేసిందన్నారు. అందుకే మహబూబ్ నగర్ ను అభివృద్ధి చేసుకోవడానికి 15 మంది మున్సిపల్ కౌన్సిలర్లు మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఆనంద్ గౌడ్ కౌన్సిలర్లకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ స్థాయి కార్యకర్త నుంచి ఎంపీ వరకు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ లో చాలా చేరికలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం లో గ్రామ స్థాయి కార్యకర్త, గ్రామ అధ్యక్షుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, పట్టణ స్థాయి అధ్యక్షుడు, మండల అధ్యక్షుడు, జిల్లా స్థాయి అధ్యక్షులు వరకు మరియు కాంగ్రెస్ పార్టీ కష్టం వల్లనే గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధ్యమౌతుందన్నారు.పార్టీలో చేరికలు ఉంటేనే పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆయన చెప్పారు. రాజకీయాల్లో అత్యంత సాధారణమైన విషయం ఏమిటంటే ఏపార్టీ లో ఉన్న విమర్శలు ప్రతివిమర్శలు సర్వసాధారణమన్నారు. ఏ పార్టీ లో ఉంటే ఆ పార్టీ విధానలతో పనిచేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. తెలంగాణ గడ్డ మీద బీఆర్ఎస్ పార్టీ ని బొంద పెట్టాలంటే సరియైన వ్యూహాలు మనకు కూడా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ సూచనలు సలహాలు తూ.చ తప్పకుండా పాటించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన కౌన్సిలర్లు తిరుమల వెంకటేశ్, టి. యాదయ్య , పుల్ల నీరజ, యాదగిరి గౌడ్, శ్రీదేవి, మోతీలాల్, షబ్బీర్ అహ్మద్, మోసిన్ షబానా, బాషా సుల్తాన , గంజి బాలేశ్వరి, వెంకట్రాములు, రజియా బేగం, అంజద్ తదితరులు ఈ రోజు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, , కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెపల్లి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.



పాలమూరుపై రేవంత్ మార్క్

- సొంత జిల్లాకు ముఖ్యమంత్రి మొదటిసారి రాక
- 4325 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పైలాన్ ఆవిష్కరణ
- జిల్లా ప్రాజెక్టు పనులు వేగం పెరిగే అవకాశం





నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లాకు రానుండడంతో ఆగిపోయిన పనులు వేగం పెరిగే అవకాశాలున్నాయి.ముఖ్యంగా కల్వకుర్తి పాలమూరు రంగారెడ్డి, జూరాల ,కోయిల్ సాగర్ ,నెట్టెంపాడు, భీమ, ఎత్తిపోతల పనులకు నిర్వహణ కోసం డబ్బులు పెంచే అవకాశాలున్నాయి. కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకం పైలాన్ ను ఆయన ఆవిష్కరించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు రూ.2945 కోట్ల నిధులు కేటాయించారు. గత పాలకులు కొడంగల్ ప్రాంతంపై వివక్ష చూపారనే విమర్శలు గతంలో చేశారు. అందుకే ఈ ప్రాంతానికి మెడికల్ నర్సింగ్ ఫిజియోథెరపీ ఉపాధ్యాయ కళాశాల సైతం ఏర్పాటు చేయనున్నారు. 300 కోట్లతో వెటర్నరీ కళాశాలను ఏర్పాటు చేయనున్నారు.344.5 ఓట్లతో డబల్ రోడ్డు నిర్మాణం 224.50 కోట్లతో మెడికల్ కళాశాలను నిర్మించ నున్నారు. ప్రధానంగా కొడంగల్ కు 220 బెడ్స్ తో ఆస్పత్రి నిర్మాణం చేయనున్నారు. 40 కోట్లతో పంచాయతీరాజ్ రహదారులు 30 కోట్లతో ఇంజనీరింగ్ కళాశాల 27.86 కోట్లతో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీటీ రోడ్లు 15.26 కోట్లతో బొంరాస్పేట దౌల్తాబాద్ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయనున్నారు.

రేవంత్ రెడ్డి పై ఆశలు

నిర్మాణం పూర్తి కాకుండా నిలిచిన ప్రాజెక్టు పనులపై ఆశలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా గత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నత్తను తలపిస్తుంది. బడ్జెట్లో ఆశించిన స్థాయిలో నిధులు కేటాయించకుండా కాలయాపన చేస్తున్నారు. ఈ జిల్లా నుండి అంచలంచెలుగా ఎదిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయిన పాలమూరు రంగారెడ్డిని పూర్తి చేయడంతో పాటు ఈ పథకానికి జాతీయ హోదా కల్పించడంలో ముఖ్యమంత్రి చొరవ చూపుతారని ఆశలు కలుగుతున్నాయి. వెనుకబడిన పాలమూరు దేశంలోనే అత్యంత వలసల జిల్లాగా పేరుంది. ఈ జిల్లా నుండి దేశ విదేశాలు వలసలు పోతుంటారు. ముంబాయి దుబాయి బొగ్గు భాయ్ ఇలా అనేక ప్రదేశాలలో కార్మికులుగా పాలమూరు జిల్లా వాసులే పనిచేస్తుంటారు. భారీ నిర్మాణాలు ప్రాజెక్టులు కొండ కోనల్లో పనిచేసేది వీరే . ఉమ్మడి జిల్లాలో 80 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తారు. నిరుద్యోగ యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉంది. ముఖ్యంగా అక్షరాస్యతలోనూ అట్టడుగున ఉంది. గట్టు ఐజ మల్దకల్ ధరూర్ ఒంటి మండలాలలో ఇప్పటికీ అక్షరాస్యత 30 శాతానికి మించి లేదు. ఈ జిల్లాలో మూడు లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ఇక్కడ పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తే వేలాది మదికి ఉద్యోగాలు వస్తాయి. ఈ జిల్లా వాసి ముఖ్యమంత్రి కావడంతో అభివృద్ధి జరుగుతుందనే ఆశతో ప్రజలు ఉన్నారు.

అత్యంత వెనుకబడిన నల్లమల ప్రాంతము నుండి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి సొంత నియోజకవర్గమైన కొడంగల్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేడు రానున్నారు. మొదటిసారి వచ్చి రూ. 4325 కోట్లతో వివిధ రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయ నున్నారు. ముఖ్యంగా నారాయణపేట కొడంగల్ మక్తల్ ప్రాంతవాసుల చిరకాల స్వప్నం ఫలించింది.కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకం అమలు చేయడం వల్ల బీడు భూములు సస్యశ్యామలం కానున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకతో జిల్లా అభివృద్ధి వేగం పెరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.



రేవంత్ రెడ్డి రాక

నేడు జిల్లాకు రానున్నారు. సాయంత్రం కోస్గి పట్టణంలో జరిగే బహిరంగ సభలో ఆయన ప్రసంగించనున్నారు. కాంగ్రెస్ నాయకులు సభ విజయవంతం కోసం వాహనాల ద్వారా తరలించడం వారు. ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు జిల్లా అభివృద్ధి కోసం ఆయన ద్వారా హామీ తీసుకోనున్నారు.

పాలమూరు యూనివర్సిటీ మా బిడ్డ : ఎమ్మెల్యే



నవతెలంగాణ- మహబూబ్ నగర్

పాలమూరు విశ్వవిద్యాలయం మా బిడ్డ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పాలమూరు యూనివర్సిటీ లో మంగళవారం ప్రధాన మంత్రి శిక్ష ఉచ్చతర్ అభియాన్ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ రోజు చాలా ఘనమైన రోజని, ప్రతి ఒక్కరూ సంతోషించాల్సిన సందర్భం అని ఆయన చెప్పారు . నాడు ఉద్యమ సమయంలో పాలమూరు విశ్వ విద్యాలయం పురుడు పోసుకున్నదని ఆయన చెప్పారు. నాడు తెలంగాణ రాష్ట్రం లో తక్కువ విశ్వవిద్యాలయాలు ఉన్నందుకు మన తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు భారీగా నష్టం జరుగుతుంది అని పోరాటం చేసి మాకు కూడా విశ్వ విద్యాలయాలు కావాలని నాడు ఉద్యమం చేస్తే,ఆ సమయంలో శాతవాహన విశ్వవిద్యాలయం , మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం తో పాటు గా పాలమూరు విశ్వవిద్యాలయం ఏర్పాటు జరిగిందన్నారు.నాటి తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో నాటి ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారిని ఒప్పించి పాలమూరు విశ్వవిద్యాలయానికి తీసుకొచ్చి భారీగా నిధులు మంజూరు చేయించడం జరిగింది అని, ఆ సమయంలో నాటి విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డితో పాలమూరు విశ్వవిద్యాలయం లో సభను ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు.సమయంలో నాటి ముఖ్యమంత్రి గారిని విశ్వవిద్యాలయం కోసం 14 కోట్ల రూపాయలు అడిగితే, వారు 18 కోట్ల రూపాయల ను ఈ పాలమూరు విశ్వవిద్యాలయానికి మంజూరు చేశారని ఈ నిధులు మంజూరు విషయంలో నాటి రాష్ట్ర మంత్రి డికె అరుణ గారి సహకారం కూడా ఉందన్నారు.ఈనాడు "ప్రధాన మంత్రి శిక్ష ఉచ్చతర్ అభియాన్" పథకానికి ఎంపిక కావడం శుభ పరిణామం అని ఆయన చెప్పారు. వెనుకబడిన మన మహబూబ్ నగర్ జిల్లా ఈ రోజు రాష్ట్రం లో నే కాదు , దేశం లో కూడా మన పాలమూరు విశ్వవిద్యాలయం పేరు నిలవడం విశేషం అని ఆయన చెప్పారు. ఇందుకు ప్రధాన కారణం అయిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా అభినందనలు తెలియజేస్తున్నామని చెప్పారు. దేశ వ్యాప్తంగా 1114 విశ్వవిద్యాలయాలు ఈ యొక్క పథకానికి అప్లై చేసుకుంటే అందులో కేవలం 25 విశ్వవిద్యాలయాలు 100 కోట్లు నిధులకు ఎంపిక కావడం అందులో మన పాలమూరు విశ్వవిద్యాలయం ఉండడం సంతోషదా యకం అని ఆయన చెప్పారు.ఈ యొక్క" ప్రధానమంత్రి శిక్ష ఉచ్చతర్ అభియాన్ పథకం" మన పాలమూరు విశ్వవిద్యాలయానికి రావడం అంటే మహబూబ్ నగర్ విద్యకు స్వర్ణయుగం లాంటిదని ఆయన చెప్పారు. ఈ పథకానికి పాలమూరు విశ్వవిద్యాలయం ఎంపిక కావడంలో రాష్ట్ర ముఖ్య మంత్రి కృషి ఎంతో ఉందన్నారు. అలాగే కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రదాన్ గారు, కిషన్ రెడ్డి గారి కృషి ఉందని, విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, వివిధ శాఖల అధికారులు మరియు విశ్వవిద్యాలయ అధ్యాపకులు కృషి ఫలితం అని వారందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు అభినందనలు తెలియ జేస్తున్నాను అని చెప్పారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం తరుపున 10 కోట్ల రూపాయలు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంజూరు చేశారని తెలిపారు. తప్పకుండా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందే విధంగా నేను కృషి చేస్తానని ఆయన చెప్పారు. బెంగళూరు హైదరాబాద్ నేషనల్ హైవేస్ ఉండడం, ఐటి హబ్ కూడా మనకు అందుబాటులో ఉండడం మనకు కలిసి వచ్చే అంశం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి,, జిల్లా కలెక్టర్ రవి గుగులోత్ ,పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎల్‌బి లక్ష్మీకాంత్ రాథోడ్,మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.



రూ.2కోట్లతో గిరిజన భవనం ఏర్పాటు

- జిల్లా కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు లింగంనాయక్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

పట్టణం నడిబొడ్డున కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రూ.2కోట్లతో గిరిజన భవన్ ను ఏర్పాటు చేసుకుంటామని జిల్లా కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు లింగంనాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవలే జరిగిన సేవాలాల్ జయంతి వేడుకల్లో గిరిజన భవన కోసం రూ. కోటి, సేవాలాల్ దేవాలయానికి రూ.40 లక్షలు ఇచ్చామని మాజీ మంత్రి చెప్పుకోవడం సరికాదన్నారు. అక్కడ గిరిజన భవన్ లేదని కేవలం షెడ్డులా ఉందన్నారు. కేవలం 15 లక్షల కేటాయించారని అన్నారు. రెండు సార్లు గిరిజనులు ఓట్లు వేసి ఆయనను గెలిపిస్తే గిరిజనులకు చేసిందేమిలేదన్నారు. పట్టణంలో కనీసం 70 మంది గిరిజనులకు కూడా డబుల్ బెడ్రూం లు ఇవ్వలేదన్నారు. ఏనుగొండ రైల్వే పట్టాల అవతల 1975లో గిరిజనుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 5 ఎకరాలు కేటాయిస్తే ఇస్తే మీ ప్రభుత్వం లాక్కొందని ఆరోపించారు. అక్కడ 670 డబుల్ బెడ రూమ్ లు కట్టి కేవలం 12 మంది గిరిజనులకు కేటాయించడం సరికాదన్నారు. గిరిజనులను మభ్య పెట్టడం మాజీ మంత్రి మానుకోవాలని హితవుపలికారు. సమావేశంలో నాయకులు కిషన్ నాయక్, తులసిరాంనాయక్, రనికుమార్, రాంచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా అదనపు పాలనాధికారి మోహన్ రావు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఈనెల 28 నుంచి మార్చి 16 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు పాలనాధికారి(రెవెన్యూ),యస్ . మోహన్ రావ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్ పరీక్షల వివరాలు తెలిపారు. జిల్లాలో 33 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం10976 మంది, రెండవ సంవత్సరం 10,954 మంది విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 21,930 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు 8:30 గం.లకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఒక నిమిషం ఆలస్యం అయిన పరీక్ష కేంద్రానికి అనుమతి ఉండదని తెలిపారు. గ్రామాల నుంచి విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేసుకోవడానికి వీలుగా ఆర్‌టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఉదయం 7:00 గం.లకు అందుబాటులో ఉంచాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రానికి సమీపంలోని జెరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద హాల్ టిక్కెట్ లలో ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులకు సహకరించేందుకు తగు మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు. పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరంగా విద్యుత్ ను సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య అధికారులు సిబ్బందిని నియమించి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఓఆర్ఎస్. ప్యాకెట్లు, హెల్త్ కిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్, రెవెన్యూ, పోలీసు శాఖ, విద్యుత్, ఆర్‌టీసీ, వైద్యం, మున్సిపల్ శాఖ తదితర అధికారులు పాల్గొన్నారు.



మాఎమ్మెల్యే ఎందుకు రాజీనామా చేయాలి

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్టశంకర్ నాయక్
- గజ్వేల్ లో రైతులకు ఒక న్యాయం... మా ఉదండపుర్ రైతులకు ఒక న్యాయమా ?
- అసెంబ్లీ లో అడిగినందుకు రాజీనామా చేయ్యాలా ?
- సొమ్ము మాదే. సోకుమాదే



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రం జాతీయ రహదారి నుండి పెద్దరేవెల్లి ,చిన్న రేవెల్లి .కొండేటి మీదుగా గంగాపూర్ వరకు డబల్ రోడ్డు మంజూరు చేయాలని గతంలో జడ్చర్ల నియోజకవర్గం ఇంచార్జ్ జనంపల్లి అనిరుద్ రెడ్డి పాదయాత్ర చేశాడు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జూలైలో మంజూరు అయితే ఎందుకు పనులు ప్రారంభించలేదని బాలనగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్టశంకర్ నాయక్ అన్నారు.మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ నియోజకవర్గం గజ్వేల్ లో ప్రాజెక్ట్ ల కింద భూములు కోల్పోతే 15 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇచ్చారు.. జడ్చర్లనియోజకవర్గ ప్రాంత ఉదండపుర రైతులకు కేవలం ఐదు లక్షల రూపాయలు మాత్రమే మంజూరు చేశారని తెలిపారు. అవి కూడా ఇప్పటి వరకు అందలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే మల్లు రవి పరిహారం కోసం ఎన్నోసార్లు పోరాటాలు చేశారన్నారు.మన ప్రాంత రైతులకు న్యాయం జరగాలి అని అడిగినందుకు రాజీనామా చేయాలా.టిఆర్ఎస్ నాయకులు అవగాహన లేక ప్రెస్ మీట్ పెట్టి నట్లు ఉందన్నారు. జీఓ నేంబర్ 337 19-07-2023 నాడు వస్తే మరి పనులు ఎందు ప్రారంభించలేదన్నారు. అనంతరం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది రమణ రెడ్డి మాట్లాడుతూ ఎన్నోసార్లు ఎమ్మెల్యేలు కలిసినా నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరించినట్లు ఆయన అన్నారు .ఈ రోడ్డుపైన గతంలో ఎన్నోసార్లు ద్విచక్ర వాహనాల దారుల సహితం ప్రమాదాల గురైన వారన్నారు.బీఆర్ఎస్ నాయకులు గమనించాలన్నారు. గతంలో గ్రామాలని అభివృద్ధి చేసింది సర్పంచ్లు అప్పుల పాలై వారికి బిల్లులు ఇవ్వకుండా పనులు చేయకుంటే సస్పెండ్ చేస్తామని బెదిరించి పనులు చేసేవారన్నారు.ఇప్పటికీ సర్పంచ్ లు అప్పుల్లో ఉన్నారుటిఆర్ఎస్ నాయకులు ఏదో ఎంపీ ఎలక్షన్ లో మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందాలని ఇంకా ఆశ తో ప్రెస్ మీట్ పెట్టినట్లు ఉంది..కానీ మీకు మొన్ననే శాసన సభ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పారని గుర్తుచేశారు. ఇలాంటి ప్రెస్ మీట్ లు పెట్టీ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే రానున్న ఎన్నికల్లో ఎం ప్రయోజనం ఉండదున్నారు..కావున ప్రజల కోసం పనులు చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అభినందనలు తెలపాలన్నారు. కానీ ఇలాంటి అసత్య ఆరోపణలు చెయ్యడం మంచిది కాదన్నారు.విలేకరుల సమావేశంలో మాజీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఆది రమణారెడ్డి. జిల్లా ఓబీసీ అధ్యక్షులు తిరుపతి .దత్తాత్రేయ .కె ఎస్ ఆర్ వెంకటరెడ్డి. ఓబీసీ మండలాధ్యక్షుడు యాదయ్య. కిషన్ నాయక్. వెంకట్ నాయక్. సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ



వీపనగండ్ల : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రక్షితమూర్తి మంగళవారం సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిస రాలను, పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్లో ఎన్ని కేసులు నమోదయ్యాయి, పెండింగ్లో ఉన్నా కేసుల వాటి వివ రాలను ఎస్ఐ నందకర్ ను అడిగి తెలుసుకున్నారు. కేసుల పట్ల అల సత్వం ప్రదర్శించకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎస్ఐకి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గురుకుల కళాశాలను సందర్శించిన కలెక్టర్



మదనాపురం : మదనాపురం మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భోజన వసతితో పాటు రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తు ఆప్యాయంగా పలకరించారు. శ్రద్ధతో చదువులను చదువుకుంటూ మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



సమస్యలను పరిష్కరించాలి : సీపీఐ

ఆత్మకూర్ : అమరచింతలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరికు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. అమరచింత అమరచింత మున్సిపల్ బడ్జెట్ సమావేశాలకు వచ్చిన వారిని కలిసి సమస్యలను వివరించారు. అమరచింత మున్సిపాలిటీ మూడో వార్డు అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వనపర్తి డిపో నుంచి ప్రతి బస్సును అమర చింతకు నడపాలని కోరారు.3,4,6,7 వార్డులలో అసంపూర్తిగా ఉన్న సీసీరోడ్లను పూర్తిచేయాలని, నాలుగో వార్డులో పార్క్ అభివృద్ధి పనులు చేపట్టాలని, మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు. భగత్ సింగ్ నగర్ రోడ్డు నుంచి మస్తీపూర్ వరకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, నాలుగో వార్డ్ లో రైతుల ఇచ్చిన భూమిలో డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలన్నారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి కుమ్మరి గిరి మీదుగా వెళ్లే మురికి కాలువను అండర్ గ్రౌండ్ డ్రైనేజీగా మార్చాలని, అర్హులైన పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. అర్హులైన బీడీ, చేనేత, వృద్ధాప్య, వికలాంగుల పింఛన్లు ఇవ్వాలని, దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, దరఖాస్తు చేయని వారికి కొత్తగా పేర్లు నమోదుకు అవకాశం కల్పించాలని కోరారు. పట్టణంలో ప్రమాదకరంగా ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్ ను తొలగించాలని వినతి పత్రంలో పొందుపరిచారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయరాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి భాస్కర్, అమరచింత మండల కార్యదర్శి అబ్రహం, దళిత సమాఖ్య జిల్లా కార్యదర్శి రవీందర్, శ్యాంసుందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని ఆసుపత్రి, కళాశాలలను పరిశీలించిన సందర్భంగా ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం దగ్గర విలేకరులతో మాట్లాడుతూ.. ఆత్మకూరు అభివృద్ధి రెవెన్యూ డివిజన్ విషయం, రోడ్డు విషయంలో ,పెద్ద కాలువ, పీజీ కళాశాల ఏర్పాటు అవసరం ఉందని, అదేవిధంగా డిగ్రీ కళాశాలలోని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, ఆత్మకూరు అభివృద్ధికి కృషి చేస్తానని, సుందరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్ ,పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షుడు రహమతుల్లా , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బీమాకు దరఖాస్తుల ఆహ్వానం



వనపర్తి రూరల్ : జిల్లాలోని మత్స్య సహకార సంఘం సభ్యులు డిండీ, శ్రీశైలం బ్యాక్ వాటర్ నందు చేపల వేట చేసే లైసెన్స్ దారులకు చేపలవృత్తిలో ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం కల్పించేటటువంటి ఐదు లక్షలకు గుర్తింపు పొందిన సభ్యుల అందరూ తమ వివరాలతో పాటు వారి నామిని వివరాలను బ్యాంకు ఖాతా వివరాలను జిల్లా శేషాచక కార్యాలయంలో t-matsya ఆన్‌లైన్ పోర్టల్‌లో విధిగా నమోదు చేసుకోవాలని జిల్లా మత్స్య శాఖ అధికారి బి లక్ష్మప్ప సూచించారు. ఈ విధంగా నమోదు చేసుకున్న వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని దరఖాస్తు చేసుకోనటువంటి వారు ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఎక్స్‌గ్రేషియా చెల్లించడం జరగదని తెలిపారు. 2024 - 25 సంవత్సరాలకు సంబంధించి పూర్తి వివరాలతో కూడిన జాబితాను ఏప్రిల్ నెలలో ఇన్సూరెన్స్ కార్యాలయానికి పంపించాల్సి ఉంటుందని, మార్చి 15వ తేదీ లోపు జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలో గుర్తింపు పొందిన సంఘం సభ్యుల వివరాలను సరిచూసుకోవాలని, నమోదు కానీ మత్స్యకారుల పూర్తి వివరాలను జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో నమోదు నిమిత్తం సమర్పించాలని మిగతా వివరాలకు మత్స్యశాఖ సిబ్బందిని సంప్రదించాలని కోరారు. సెల్. 8897347063 సంప్రదించాలన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత

వనపర్తి రూరల్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మార్చి 9న వనపర్తి న్యాయస్థానాలలో , ఆత్మకూరు న్యాయస్థానంలో జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వి రజిని ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ క్రిమినల్ ప్రిలిటిగేషన్ కేసులు చెక్ బౌన్స్ కేసులు బ్యాంకు కు సంబంధించిన కేసులు మోటారు వాహనాలకు సంబంధించిన కేసులు పరిష్కరించుకోవాలని, కేసుల పరిష్కారంలో రాజీమార్గమే రాజమార్గం అని, ఇందుకు లోక్‌అదాలత్ సంస్థ కృషి చేస్తుందన్నారు. లోక్ అదాలత్ కేసుల పరిష్కారానికి న్యాయవాదులు పోలీసు సిబ్బంది తదితరులు సహకరించాలని వారు కోరారు.

సామాజిక న్యాయ దినోత్సవంపై ర్యాలీ

వనపర్తి రూరల్ : రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజ్ నుంచి వనపర్తి సీఐ నాగ భూషణం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఎస్పీ రక్షిత కె మూర్తి ఆదేశానుసారం నిర్వహించడం జరుగుతుందని భరోసా సెంటర్‌పై ఆయన మాట్లాడుతూ అత్యాచారానికి లైంగిక వేధింపులకు గురైన బాలబాలికలను ఒకే గొడుగు కిందికి తీసుకొని వచ్చి అన్ని రకాల సేవలు అందించడం జరుగుతుందని , బాధితురాలికి ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తూ బాధితులకు మేమున్నామని భరోసా వారికి ఇవ్వడం జరుగుతుందని, ఈ భరోసా కేంద్రం ద్వారా 161 రికార్డు స్టేట్మెంట్ మెడికల్ సపోర్టు ఇవ్వడం జరుగుతుందని వారు డిగ్రీ కళాశాల విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ , రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చిన్నమ్మ , తామస్, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ శిరీష, కృష్ణ , సాగర్ , నాగలక్ష్మి , కీర్తి , రాణి , సఖి సిఏ కవిత డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి : కలెక్టర్



ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపాలిటీ 2024 - 25 సంవత్సరం అంచనా బడ్జెట్ మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది .మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాల యంలో బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సమా వేశానికి మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి అధ్యక్షత వహించారు. కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,వనపర్తి అదరపు కలెక్టర్ సంచిత గాంగ్వార్, మున్సిపల్ కమిషనర్ నాగరాజ్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.ఈ సమావేశం మునిసిపల్ 2024-25 సంవత్సరానికి గాను రూ.8.20 కోట్ల బడ్జెట్‌ను మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు .అధి కారులు సకాలంలో ఆస్తి, నల్ల పన్నులు, వసూలు చేసి ఆదాయం పెంచేందుకు దృష్టి పెట్టాలని సూచించారు . మున్సిపాలిటీ పరిధి లోని నిబంధనలకు విరుద్ధంగా లే అవుట్లు ఉండకూ డదని, అలాంటి వాటి పట్ల ప్రజలు మోసపోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్లాట్ల విషయంలో డబుల్ రిజిస్ట్రేషన్ వంటి అవక తవకలు లేకుండా టౌన్‌ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .శానిటేషన్ విషయంలో అధికారులు వార్డు ప్రజల సమస్యలను దోమల బెడద, తాగునీటి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఆదేశించారు. అధికారులు బాధ్యతయుతంగా పనిచేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్క రించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు , సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ప్రథమ విద్యార్థులకు రూ. 15వేల బహుమతి..

ఆత్మకూరు మండలంలోని బాలకృష్ణాపురం గ్రామంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని మంగళవారం కలెక్టర్ , ఎమ్మెల్యే సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వారు మాట్లా డుతూ.. త్వరలో జరగబోయే వార్షిక ఇంటర్ , పదవ తరగతి పరీక్ష లో జిల్లా మొదటి స్థానం పొందిన వారికి రూ.15 వేలు బహుమతిగా అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నియోజక వర్గంలో పదవ తరగతిలో ప్రథమ స్థానం పొందిన వారికి కాంగ్రెస్ పార్టీ తరపున మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రెండు లక్షలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ , కేజీబీవీ ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, టీపీసీసీ అధికార ప్రతినిధి కే. నాగ రాజు గౌడ్, ఆత్మకూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీని వాసులు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా ,నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు తులసిరాజు ,కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

కళాశాలసమస్యలుపరిష్కరించాలి : ప్రిన్సిపాల్

ఆత్మకూరు పట్టణంలోని డిగ్రీ కళాశాల సమస్యలను పరిష్కరించాలని కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసాద్ కోరారు. కళాశాలకు వచ్చిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, అడిషనల్ కలెక్టర్ సంచిత్ గాగ్వార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా పట్టణానికి దూరంగా ఉండటం వలన బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని, కళాశాలకు రోడ్డు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్‌కి కృషి చేయాలని, తరగతి గదులు సరిపోవడం లేదని కళాశాలకు నిర్మిస్తున్న గదులకు వెళ్లటకు మెట్లు నిర్మించాలని, మంచినీటి సరఫరా, కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. తమ వంతు కృషి చేస్తామని కలెక్టర్, ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.







ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో మార్చురి లేకపోవడంతో పోస్ట్మార్టం నిర్వహించడాన్ని పరిశీలించారు . ఈ సందర్భంగా పోస్టుమార్టం గదికి తక్షణమే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆసుపత్రిలోని దాతలు సహకరించిన మినరల్ వాటర్‌ను ప్రారంభించారు. . అనంతరం ఆసుపత్రిలోని ప్రతి గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు ,సిబ్బంది తో కలిసి ఆసుపత్రిలోని ప్రధాన సమస్యలు అడిగితే తెలుసుకున్నారు. వైద్యులు ఎంతమంది విధులు నిర్వహిస్తున్నారని, ఇంకా ఎంత అవసరం ఉందని, మౌలిక సదుపాయాలు ,కొత్తగా భవన నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ వైద్య అధికారులకు సూచించారు. మౌలిక సదుపాయాలకు కల్పనకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ రాజ్ కుమార్, వైద్యులు ,వైద్య సిబ్బంది ,ఆసుపత్రి సిబ్బంది , పిసిసి అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

చేనేత వస్త్ర తయారీ కేంద్రం ప్రారంభం



వనపర్తి రూరల్ : అమరచింతలో మంగళవారం కలెక్టర్ తేజ చందులాల్ పవర్ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అదనపు కలెక్టర్ సంచిత్ గంగాతో సందర్శించారు. అమరచింత చేనేత వస్త్రాల తయారీపై నేతన్నలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ స్వయంగా మగ్గంపై కూర్చుని వస్త్రాలను నేసే తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన చేనేత కేంద్రం పక్కన ఉన్న డంపింగ్ యార్డ్ వేరే ప్రదేశానికి తరలించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అమరచింత బస్టాండ్ నిర్మాణానికి సంబంధించిన నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఉద్యోగమేళా ..

వనపర్తి రూరల్ : ఈనెల 22న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కేటీఆర్ నందు ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపల్ ఎస్ సురేష్ తెలిపారు.ఈ జాబ్ మేళా జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని 715 ఉద్యోగ ఖాళీలకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల మధ్య వయసుగల ఆసక్తి గల నిరుద్యోగ అభ్యర్థులు తమ సర్టిఫికెట్లతో ఆధార్ కార్డు బయోడేటా ఫామ్ తో ఉద్యోగమేళాలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపికైన అభ్యర్థులకు పదివేల నుండి 25 వేల రూపాయలు చెల్లించబడుతుందని మిగతా వివరాలకు కొరకు కార్యాలయ సిబ్బందిని సమర్పించాలని ఫోన్ నెంబర్ 9948568830, 8501981558, 950205227 నెంబర్లకు సంప్రదించాలని ఆయన తెలిపారు

మహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్యానాయక్



పానగల్ : సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాల సాధనకు గిరిజనులు పనిచేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం. బాల్యానాయక్, పాన్గల్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. మంగళవారం పానగల్ మండలం తెల్ల రాళ్లపల్లి తండాలో సత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాల్ని గిరిజనుల్లు నిర్వహించారు. గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి గిరిజన సాంప్రదాయ పద్ధతులు గిరిజనులు దుస్తులు ధరించి సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ర్యాలీలో నినాదాలు చేశారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ పూజా కార్యక్రమం నిర్వహించారు. భోగి బండార్ పూజను గిరిజన పూజారి నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పానగల్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ , పాన్గల్ ఎస్ఐ వేణు, గ్రామ కార్యదర్శి నర్మదా, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్ , శివ లాల్ , నిర్వాహకులు కమిటీ చైర్మన్ రాజు , రవితేజ , గిరిజన నాయకులు సోమ్లా నాయక్ శివయ్య హరిలాల్ పరమేశ్వర్ మహిళా సంఘం అధ్యక్షురాలు చిట్టెమ్మ పాల్గొని కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్, మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ ఎస్సై వారు మాట్లాడుతూ యువత చెడు వైపు పోకుండా అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు సేవాలాల్ మహారాజ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరిజన ఉద్యోగస్తులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



బడ్జెట్ సమావేశం బహిష్కరణ



ఆత్మకూరు : అమరచింత మండలంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం జరిగిన 2024-25 బడ్జెట్ సమావేశాన్ని పాలకమండలి సభ్యులు బహిష్కరించారు . ఈ సమావేశానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ,కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ , అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మంగమ్మ బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభించగా కౌన్సిలర్లు అడ్డుకున్నారు.. గత సంవత్సరం బడ్జెట్ వాటి పై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు వాటి లెక్కలు తెలుపలేదని ఆరోపించారు. దీంతో సభ సమావేశం అర్ధాంతరంగా ముగిసింది . ఈ సమావేశంలో వైస్ చైర్మన్ గి.ఏస్. గోపి, మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడికి .. ఏడాది శిక్ష , పదివేల జరిమానా

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా పరిధిలోని గోపాల్పేట మండలంలో 2017 ఆగస్టు 5న నర్సింగాయపల్లి గ్రామానికి చెందిన గగనం ఎల్లప్ప తండ్రి బంగారయ్య వయసు 65 సంవత్సరాలు గల ఇతను నరసింగపల్లి బస్టాండ్ నిలబడి ఉండగా వనపర్తి నుంచి మోటార్ సైకిల్ ఏపీ 22 గల డ్రైవర్ మంగలి లింగస్వామి తండ్రి రాములు వయసు 25 సంవత్సరాలు రేమద్దుల గ్రామానికి చెందిన అతను మోటార్ సైకిల్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి అతనిని గుద్దినందువల్ల బలమైన గాయం చేత హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన కేసు విషయంలో నర్సింగాయపల్లి గ్రామానికి చెందిన పోచమ్మ భర్త మన్యం కేసు నమోదు నిమిత్తం ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయగా అట్టి కేసు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత కోర్టు కానిస్టేబుల్ రమేష్ సాక్షులను జడ్జి ముందర ప్రవేశపెట్టగా వాదోపవాదాలు విన్న తర్వాత సెకండ్ అడిషనల్ జడ్జి జానకి కావడంతో నేరస్థునికి ఒక సంవత్సరం శిక్ష వెయ్యి రూపాయల జరిమానా విధించారు ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీసు అధికారులను ప్రాసిక్యూషన్ సమయంలో సపోర్ట్ చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నిర్వహించే పోలీస్ సిబ్బందిని అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం ఫిబ్రవరి 21, 2024 www.navatelangana.com

పశువైద్య శాఖలో వేతన బకాయిలివ్వండి

- ఉన్నతాధికారులకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వినతి

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

పశువైద్య శాఖలో తనకు గత 13 సంవత్సరాల 7 నెలల బకాయి వేతనాలు ఇప్పించాలని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఉప్పర పోతులపల్లి వెంకటస్వామి ఉన్నతాధికారులను కోరారు. మంగళవారం స్థానిక విలేకరుల ముందు తన గోడు వెల్లబోసుకున్నారు. కొల్లాపూర్ పశువైద్య శాఖలో జనవరి 11, 1982లో పెద్దకొత్తపల్లి మండలం కల్వకోలు గ్రామీణ పశు వైద్యశాలలో, యన్మన్‌బెట్ల గ్రామీణ పశు వైద్యశాలలో అటెండర్‌గా 1995 నుండి 2024 వరకు, ఇటీవల పశు వైద్య కేంద్రం నార్లాపూర్ గ్రామం, ప్రస్తుతం కోడేరు మండల కేంద్రంలో పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. గతంలో పశువైద్య సంచాలకులు ఏఎం.ఖాన్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పశువైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్యాంసుందర్, జనరల్ అమిద్, కొల్లాపూర్ ఏడీ రామేశ్వరరావుల హయాంలో నియామకమై పనిచేసినట్లు ఆయన తెలిపారు. తనకు రావలసిన వేతన బకాయిలను ఇప్పించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డితో పాటు గత ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, నాగర్‌కర్నూల్ కలెక్టర్లకు పశు వైద్య శాఖ ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేసినట్లునాయన తెలిపారు. అదేవిధంగా తన ఆర్థిక ఇబ్బందులను గమనించి వేతన బకాయిలను చెల్లించి ఆదుకోవాలని ఆయన కోరారు.

తల్లిదండ్రులకు పాదపూజ

కందనూలు : పట్టణంలోని స్థానిక ఈశ్వర్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించారు. పాఠశాల ఏజీఎమ్ భాస్కర్ రెడ్డి, కో-ఆర్డినేటర్ మధుసూదన్, డీన్ శివకుమార్, ప్రిన్సిపల్ రాజీవ్ ప్రియదర్శన్, మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి విశిష్టత, కుటుంబ ప్రేమాభిమానాలు, గౌరవం, వారితో ఎలా కలిసి ఉండాలో వివరించారు. కార్యక్రమంలో 6 నుండి 9వ తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలం క్రియాశీలక సభ్యులు ప్రసాద్ గౌడ్ పీఈటీ కృష్ణ ప్రసాద్ గౌడ్, ఎస్‌జీఎఫ్ మాజీ సెక్రెటరీ ఇటీవల అకాల మరణం పొందినారు. ఈ విషయం జిల్లా, రాష్ట్ర శాఖలకు తెలిసి రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు స్పందించి బాధిత కుటుంబానికి రాష్ట్ర శాఖ ఉపాధ్యాయ సంక్షేమ నిధి నుండి వచ్చిన లక్ష రూపాయల చెక్కును జిల్లా అధ్యక్షులు సూర్య శ్రీనివాస్ గౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షులు బల్మూరి రాంచంద్రారావు, ప్రధాన కార్యదర్శి తుమ్మల సురేందర్ రెడ్డి, పత్రికా సంపాదక వర్గ సభ్యులు దొడ్ల సత్యనారాయణ రెడ్డి చేతుల మీదగా ప్రసాద్ గౌడ్ భార్య రజినీకి అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, పాలమూరు శ్రీనివాసులు, అరవింద్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, శివ, కాజా మైనుద్దీన్, జిల్లా నాయకులు ప్రమోద్, గణేష్, తాడూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ.వెంకటేష్, కే.సుధాకర్, నాగర్‌కర్నూల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.బాబురావు, సుదర్శన్, బిజినపల్లి మండల ప్రధాన కార్యదర్శి శేఖర్, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, రాఘవేందర్, వెంకటయ్య, త్యాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్‌కు పలు అవార్డులు

కందనూలు : నాగర్‌కర్నూల్ లయన్స్ క్లబ్‌కు అనేక అవార్డులు లభించాయి మహబూబ్‌నగర్ అనంత మారుతి గార్డెన్స్ వేదికగా రీజియన్ చైర్మన్ శ్రీనివాసులు అధ్యక్షతన మాజీ గవర్నర్ రాధాకృష్ణ గౌరవ అతిథిగా నిర్వహించిన లయన్స్ ప్రాంతీయ సమావేశంలో క్లబ్ నిర్వహించిన అన్నదానం, రక్తదానం, పాఠశాలల్లో నీటి సౌకర్యం కొరకు వాటర్ ట్యాంకుల బహుకరణ, మెడికల్ క్యాంపులు, అవగాహన కార్యక్రమాల నిర్వహణలో మొత్తం ఆరు అవార్డులు అందుకున్నారు. వ్యక్తిగత అవార్డుల విభాగంలో బెస్ట్ ప్రెసిడెంట్‌గా రామకృష్ణ రెడ్డి, బెస్ట్ సెక్రటరీగా అమరేందర్ రెడ్డి, బెస్ట్ క్లబ్, కాబినెట్ మెంబర్ల విభాగంలో హకీం విశ్వప్రసాద్, రాజవర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, తెప్ప శ్రీనులు అవార్డులు అందుకున్నారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, రాచురి వెంకట రాజ, పోల శ్రీనివాసులు, లక్ష్మి నరసింహ గౌడు, ప్రేమకుమార్ రెడ్డి, వాసవి రాఘవేందర్, శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



ఉప్పునుంతల : మండల కేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌గా గౌతమ్, డీఈఓగా కిరణ్, ఎంఈఓగా అక్షయ్, కాంప్లెక్స్ హెచ్‌ఎంగా మురళి, హెచ్‌ఎంగా వరలక్ష్మిలు, ఛాత్రోపాధ్యాయులుగా 22మంది విద్యార్థులు వ్యవహరించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ముఖ్య అతిథితులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి రామారావు, కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే, మీపైన మీకు నమ్మకం ఉండాలన్నారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, బాలమణి, వెంకటేష్, పద్మావతి, సమీప పాఠశాల ఉపాధ్యాయులు కరుణాకర్, జానకిరాం పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కోడేరు : మండల కేంద్రంలో గ్లోబల్ అక్షరాభ్యాస్ స్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో కలెక్టర్‌గా ప్రహర్షిణి, జిల్లా విద్యాధికారిగా లోకబంధు, మండల విద్యాధికారిగా ఈక్షిత్, స్కూల్ ప్రాధానోపాధ్యాయులుగా ఆరాధ్య విధులు విజయవంతంగా నిర్వహించారని పాఠశాల యాజమాన్యం కె.శ్రీనివాసులు అడ్వొకెట్, మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ సాగర్, ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో విజేతలుగా మొదటి బహుమతి లక్ష్మి ప్రసన్న, రెండవ బహుమతి అభిజ్ఞ వీరు ఇరువురు గెలుచుకున్నారు.

బాధిత కుటుంబానికి అండగా కాంగ్రెస్..



ఊరుకొండ : అనారోగ్యంతో మృతి చెందిన దేవమ్మ కుటుంబానికి కాంగ్రెస్ ఎల్లవేళల అండగా ఉంటుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన పులిమాటి దేవమ్మ(70) అనారోగ్యంతో మృతి చెందింది. గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాదారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి, డీఎన్‌ఆర్ యువసేన పేరిట రూ.5వేలు, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి రూ.5వేలు, అదే విధంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు వీరెడ్డి వెంకట్ రెడ్డి రూ.2వేలు ఆర్థిక సహాయం కింద మొత్తం రూ.12వేలు కాంగ్రెస్ నాయకులు, యువసేన సభ్యులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నర్సంపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత 5ఏండ్లుగా ఊరుకొండ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు వివిధ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ఆర్థిక సహాయాలు అందిస్తూ, పేద ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నారని, గరీబోళ్ల పాలిట దైవమయ్యారని ఆర్థిక సాయం అందజేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు వీరెడ్డి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ బీసీసెల్ అధ్యక్షులు గోపాల్, శేఖర్ రెడ్డి, రఘుమా రెడ్డి, యువసేన సభ్యులు రమేష్, శ్రీశైలం, ప్రభాకర్, రాఘవేందర్, నిరంజన్, అనిల్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే పేదల జీవితాలలో 'వెలుగు'లు : మాజీ మంత్రి

నవతెలంగాణ-తెలకపల్లి



విద్యతోనే నిరుపేదల జీవితాలలో వెలుగులు సమాజ అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చేరుకున్న వారు మండల కేంద్రంలోని సీఎల్‌ఆర్ విద్యాసంస్థను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ చదువే అన్ని సమస్యలకు మార్గాన్ని చూపుతుందన్నారు. జీవన ప్రమాణ స్థాయిని పెంచడంతోపాటు సమాజ వికాసం ఉన్నతికి చదివే మార్గమన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం, సీఎల్‌ఆర్ విద్యాసంస్థ అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని బాగా చదివి ఉన్నతంగా ఎదిగి తమ తోటి వారికి సాధ్యమైనంత చేయూతను అందించాలని సూచించారు. ఈ సందర్భంగా నిరుపేద విద్యార్థులకు సీఎల్‌ఆర్ విద్యాసంస్థ అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించి సంస్థ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థ చీఫ్ అడ్వైజర్ కే.లక్ష్మారెడ్డి, కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి, ప్రిన్సిపల్స్ మర్యాద ప్రకాష్ రెడ్డి, ఎస్.సందీప్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

8లక్షల కోట్ల అప్పులోకి రాష్ట్రం

- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి కృష్ణారావు
- పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా

ప్రతి కార్యకర్త పనిచేయాలి

నవతెలంగాణ-అచ్చంపేట

రాష్ట్రం 8లక్షల కోట్ల అప్పులోకి కూరుకుపోయిందని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం పట్టణంలో కాంగ్రెస్ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొని మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల చేయాలన్నారు. 16 ఎంపీ స్థానాలు కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచే విధంగా కృషి చేయాల నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇందిరాగాంధీ కుటుంబానికి చరిత్ర ఉంది. ప్రధానమంత్రి అవకాశాలు వచ్చిన వదులుకున్నారు. కేసీఆర్ కుటుంబం అధికారంలోకి రాగానే కుటుంబ సభ్యులకు పదవులను అప్పగించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గుర్తించాలన్నారు. ధనిక రాష్ట్రాన్ని రూ.8లక్షల కోట్లు అప్పుగా మార్చిన ఘనత కేసిఆర్‌కు దక్కిందన్నారు. అయినప్పటికీ సంక్షేమ పథకాలు అమలుతీరిలో తీవ్రంగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. మీ అందరికీ తెలుసు లక్ష కోట్లు ఖర్చు చేసి నిర్మాణం చేసిన మేడిగడ్డ ప్రాజెక్ట్ పరిస్థితి మీ అందరికీ తెలుసన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పరిపాలన విధానాన్ని పూర్తిగా అస్తవ్యస్తంగా చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. త్వరలోనే రూ.500లకి సిలిండర్, నియో



జకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి మంత్రివర్గం నిర్ణయించిందన్నారు. ఇప్పటికే ప్రతి నియోజకవర్గానికి రూ.10కోట్ల మంజూరు చేసామన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ పాలమూరు-రంగారెడ్డి, కేఎల్‌ఐ ప్రాజెక్ట్, నక్కల గండి రిజర్వాయర్, ఎస్‌ఎల్‌బీసీ స్వరంగం ప్రాజెక్టులలో అచ్చంపేటకు రావలసిన సాగు, తాగునీరు వచ్చే విధంగా చూడాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఢిల్లీలో అధికార ప్రతినిధి డాక్టర్ మల్లు రవి, ఏఐసీసీ కార్యదర్శి చిన్నారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, స్థానిక నాయకులు నరసయ్య యాదవ్, సీఎం రెడ్డి, అనంతరెడ్డి, జడ్పీటీసీ మంత్రి నాయక్, గోపాల్ రెడ్డి, రాజేందర్ న్యాయవాది, మాధవరెడ్డి, శత్రు నాయక్, కపిలవాయి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అధికారం ఉందని విర్రవీగిన గువ్వల గువ్వను గుయ్యి అనిపించారు

- అచ్చంపేట ప్రజలను అభినందించిన మంత్రి

ఎన్నికలలో గెలుపు ఓటములు సహజం, పదవులకు ఎవరు శాశ్వతం కాదు. కానీ అధికారం ఉందని మీ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గువ్వను గుయ్యి అనిపించారనీ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అచ్చంపేట ప్రజలను అభినందించారు. మంగళవారం పట్టణంలో పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అధికార అహంకారంతో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడ్డారనీ, పరిపాలన వ్యవస్థను అస్తవ్యస్తం చేశాడన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులను అవమానపరిచారనీ, సొంత పార్టీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేశారనీ ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన ఎంత విర్రవీగారో మనందరికీ తెలుసన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మీరు చైతన్యమై ఓటు హక్కుతో గువ్వల బాలరాజు గువ్వను గుయ్యి అనిపించారనీ అభినందించారు. ఉమ్మడి జిల్లాలో ఇంతవరకు జరిగిన ఎన్నికల్లో 50వేల మెజార్టీ ఎవరికి రాలేదని గుర్తు చేశారు. వంశీకృష్ణ మీద మీరు చూపిన ఆదరణకు ప్రత్యేకంగా అభినందనీయమన్నారు.

ఇంటర్, పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ కె.సీతారామారావు

నవతెలంగాణ-కందనూలు

ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం తన ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్, పది వార్షిక పరీక్షలలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి భరోసా కల్పించాలన్నారు. ఈ నెల 28 నుండి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగుతాయన్నారు. అలాగే పదో తరగతి వార్షిక పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 02 వరకు ప్రతి రోజు ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు కొనసాగుతాయని తెలిపారు. ఇంటర్ పరీక్షలకు మొదటి సంవత్సరం 6,837 విద్యార్థులు, రెండవ సంవత్సరం విద్యార్థులు 7,034, మొత్తం 13,871మంది విద్యార్థులు హాజరు కానుండగా, 32 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, పదో తరగతి పరీక్షలకు బాలురు-5227 బాలికలు-5332, మొత్తం 10,559మంది విద్యార్థులకు గాను 60 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షలు సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారికి ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్‌లను మూసి వేయించాలని, 144



సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం.గోవిందరాజులు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, జిల్లా రవాణా అధికారి చిన్న బాలు, డీపీఓ కృష్ణ, డీపీఆర్ఓ కిరణ్ కుమార్, నాగర్‌కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో యూపీఎల్ టోర్నీ

ఉప్పునుంతల మండల లెవల్ కాంసానిపల్లి సమీపంలో యూపీఎల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్న ఆర్గనైజర్స్ పలువురు దాతల సహకారంతో క్రీడలు కొనసాగుతున్న ప్రాగణంలో అన్ని వసతులతో మౌలిక సదుపాయాలు కల్పించి క్రీడాకారులు, ప్రజల ప్రశంసలు పొందుతున్నారు. క్రీడా మైదానంలో పోలీసు సిబ్బంది, ఫస్ట్ ఎయిడ్ కిట్‌తో ఆశ వర్కర్లు, తాగునీరు, టెంట్లు, కుర్చీలు, మధ్యాహ్నం భోజనం, క్రీడాకారులకు డ్రస్సులు, మ్యాచ్ బ్రేక్ టైంలో మంచినీటి సదుపాయం నాణ్యతతో కూడిన సౌకర్యాలు, ప్రత్యేకంగా కామెంట్రీ, అంపైర్‌తో పాటు ఎలాంటి లోటు లేకుండా క్రీడలను ప్రోత్సహించి మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేలా చక్కటి విధి విధానాలతో నిర్వహిస్తున్న క్రీడాకారులపై నవ తెలంగాణ ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-ఉప్పునుంతల

మండలంలోని యువతను క్రీడలతో నైపుణ్యాన్ని వెలికి తీసి ప్రోత్సహించేలా సహకారాన్ని అందిస్తున్న పలువురు మండల స్థాయి నాయకులు ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి రూ.40వేలు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి రూ.30వేలు, కర్నే లక్ష్మీనారాయణ అడ్వకేట్, మాజీ సర్పంచ్ రూ.25వేలు, గోపిరెడ్డి అనురాధ రఘుపతి రెడ్డి (ఎంపీటీసీ) రూ.20వేలు, కొట్టే శ్రీను యాదవ్ రూ.10వేలు, కలమండల రామస్వామి, మాగాని రాంబాబు రూ.5వేల చొప్పున, కట్ట అచ్యుతారెడ్డి, కొట్టే శ్రీను యాదవ్, గందెసిరి మనోహర్, భయ్యా నరేష్ యాదవ్, వెల్జూరి రేనయ్య యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు టోర్నమెంట్ సలహాదారులుగా సహకరిస్తున్న దాతలకు క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ యజమాన్యం చెన్నకేశవులు, వినోద్, క్రికెట్ అభిమానులు అభినందనలు తెలిపారు.

దాతల సహకారంతో టోర్నమెంట్ నిర్వహిస్తున్నాం..



క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశాం, రానున్న రోజులలో ప్రభుత్వం, పాలకులు క్రీడా ప్రాగణాలు, ఆట వస్తువులు, క్రీడల పై ప్రత్యేక దృష్టి పెట్టి క్రీడలను మరింత మెరుగ్గా ప్రోత్సహించే విధంగా కృషి చెయ్యాలి.

- యూపీఎల్ ఆర్గనైజర్, క్రీడాకారుడు, కె.చెన్నకేశవులు, కంసానిపల్లి

కరోనా నుంచి క్రికెట్ మైదానంలో..



హైదరాబాద్, జిల్లా పరిధిలో జరిగే క్రీడలలో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ కామెంట్రీ చేస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ కొనసాగుతున్న ఈ టోర్నీకి ఆహ్వానించిన ఆర్గనైజర్స్‌కి అభినందనలు తెలుపుతూ, క్రీడా శాఖ అధికారులు నన్ను గుర్తించి రానున్న రోజులలో క్రికెట్ స్టేడియాలలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అవకాశం రావాలని పై స్థాయికి ఎదగాలని ఉంది.

- యండీ.మజీద్ కామెంటరీ, ఇప్పలపల్లి

యూపీఎల్ టోర్నీలో అంపైర్లుగా కొనసాగుతున్నాం..



క్రీడా శాఖ అధికారులు క్రీడాకారులకు క్రికెట్ మైదానానికి సరిపోయినంత భూమిని ప్రభుత్వం గుర్తించి మండలానికి ఒకటి చొప్పున క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసి క్రీడాకారుల నైపుణ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తూ యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడలవైపు దృష్టి పెట్టే విధంగా ప్రభుత్వ యంత్రాంగం, పాలకులు ప్రోత్సహించి మరింత మెరుగుపరచాలి.

- రాకేష్ , అశోక్, కాంసానిపల్లి



లంబాడీల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే




నవ తెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని మారుమూల గిరిజన తండాల్లోని లంబాడీల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. పట్టణంలోని సాయి గార్డెన్‌లో అధికారికంగా నిర్వహించిన సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. లంబాడి గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అన్నారు. సేవాలాల్ మహారాజ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ ముందుకు సాగాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే గిరిజనుల అభివృద్ధి కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతి అధికారికంగా నిర్వహించేందుకు రూ.1కోటి నుండి 2కోట్లకు పెంచిందన్నారు. వచ్చే సంవత్సరం నాటికి జిల్లా కేంద్రంలో బంజారా భవన నిర్మాణానికి స్థల కేటాయింపుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతకుముందు పట్టణంలో నిర్వహించిన బంజారా, లంబాడీ గిరిజనుల ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో సభాధ్యక్షులు మన్య నాయక్, ఉత్సవ కమిటీ నాయకులు గోపాల్ నాయక్, గిరిజన ఉద్యోగ సంఘ నాయకులు రాముడు నాయక్, రాంజీ నాయక్, రామచందర్ నాయక్, నియోజకవర్గంలోని ఐదు మండలాల లంబాడీల గిరిజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్ష

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్
- ఫీజు రీయంబర్స్‌మెంట్స్, మెస్ ఛార్జీలపై స్పష్టత కరువు
- యూనివర్శిటీల అభివృద్ధిని గాలికి వదిలేసిన ప్రభుత్వాలు

నవతెలంగాణ-కందనూలు



పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్షల మారిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు రజనీకాంత్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 7.8శాతం మాత్రమే కేటాయించిందన్నారు. అంటే విద్యారంగానికి రూ.21,389 కోట్లు కేటాయించిందని, గత బడ్జెట్‌తో పోలిస్తే కేవలం రూ.2,296 కోట్లు పెరిగిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో యూనివర్సిటీలు దెబ్బతిన్నాయి. కాంగ్రెస్ అధి కారంలోకి వచ్చిన తర్వాత మెస్, భవనాలు, ఖాళీల భర్తీ, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని, ప్రతి యూనివర్శిటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని, ఉస్మానియాకు రూ.వెయ్యి కోట్లు కేట్ ఇస్తామని, జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్సిటీల కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ యూనివర్శిటీలు అభివృద్ధి కోసం రూ.500కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రకారం బాసర ఐఐఐటీలలాగా మరో రెండు కేటాయిస్తామని చెప్పి వాటి గురించి కూడా ప్రస్తావన లేదన్నారు. నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాని అభివృద్ధి చేయాల ని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థులను కలుపుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళ నలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శి ఎండీ.సయ్యద్, యం.తారా సింగ్, జిల్లా నాయకులు కార్తీక్, రాజేష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పీవీలోని జిజ్ఞాస యువతకు మార్గదర్శకం



బిజినేపల్లి : భారతరత్న మన మాజీ ప్రధాని పీవీ నరసింహారావులో ఉన్న జిజ్ఞాసను ప్రస్తుత యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కుమారుడు పీవీ.ప్రభాకర్ రావు అన్నారు. మంగళవారం భారతరత్న పురస్కారం లభించిన సందర్భంగా నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని భారతరత్న పీవీ.నరసింహారావు చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. పీవీ నరసింహారావు తన జీవన యానంలో ఎక్కడ రాజీ పడకుండా కఠోర శ్రమతో తనలో ఉన్న జిజ్ఞాసను, పట్టుదలని, కృషిని తను చనిపోయే వరకు కొనసాగించారన్నారు. ఈ స్ఫూర్తిని ప్రస్తుత యువత ఆదర్శంగా తీసుకుంటే మన సమాజం అత్యంత ఉన్నతంగా మారే అవకాశం ఉందన్నారు. నవోదయ విద్యాలయాలు ఇప్పటివరకు దేశవ్యాప్తంగా సాటిలేని విద్యాసంస్థలుగా నిలవడంలో పీవీ.నరసింహారావు కృషి మరువలేనిదన్నారు. అనంతరం విద్యాలయ సిబ్బంది పీవీ.ప్రభాకర్ రావుని ఘనంగా సన్మానించారు.

నేడు గుండాల టెంకాయల వేలం

వెల్దండ : మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని గుండాల అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలలో టెంకాయలు అమ్ముకొనుటకు బుధవారం వేలం పాట నిర్వహించినట్లు ఆలయ ఈవో ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 1:30గంటలకు టెంకాయల విక్రయంతోపాటు, లడ్డు, పులిహోర ప్రసాదం, చిప్పలు పోగు చేసుకొనుటకు మార్చి 5 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఒప్పందం చేసుకొనుటకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఈవో పేర్కొన్నారు. కలిగిన వ్యాపారులు హరజు పాడేందుకు ముందు టెంకాయల వేలం, లడ్డు పులిహో ప్రసాదం కొరకు రూ.20వేలు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు రూ.10వేలు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు. వేలం పాట అనంతరం వేలం పాటలో భాగస్వాములైన వారి డిపాజిట్లు తిరిగి చెల్లించనున్నట్లు ఈవో పేర్కొన్నారు. వేలం పాట అనంతరం 75శాతం డబ్బు చెల్లించనిచో తిరిగి మళ్లీ వేలంపాట నిర్వహించనున్నట్లు ఈఓ తెలిపారు.

సీఎస్ఐఆర్-నెట్ పరీక్షలో విద్యారాణి ప్రతిభ

బిజినేపల్లి : సీఎస్ఐఆర్, యూజీసీలు సంయుక్తంగా డిసెంబర్-2023లో జాతీయ స్థాయిలో నిర్వహించిన నెట్ అర్హత పరీక్ష ఫలితాల్లో బిజినపల్లి మండలం పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.విద్యారాణి ఆల్ ఇండియా 163వ ర్యాంకుతో అర్హత సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఫలితాలు సోమవారం విడుదలయ్యాయని తెలిపారు. ఫిజికల్ సైన్సెస్ విభాగంలో జాతీయస్థాయిలో 26,598మంది అభ్యర్థులు హాజరు కాగా 3602మంది అర్హత సాధించారని, అందులో నాకు 163వ ర్యాంకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ పరీక్షలో అర్హత సాధించడం ద్వారా జాతీయస్థాయి విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేయుటకు అర్హత పొందినట్లు వారు తెలిపారు.

చెల్లెలిపై అన్న కత్తితో దాడి

- మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆస్పత్రికి తరలింపు



అచ్చంపేట : ప్రేమించి పెళ్లి చేసుకుందని చెల్లెలుపై అన్న కత్తితో దాడి చేసినా ఘటన అచ్చంపేట మండలం గుంపనపల్లిలో మంగళవారం చోటుచే సుకున్నది. తెలిసిన వివరాల ప్రకారం చెల్లెలు, చెంచు పలుగు తండాకు చెందిన ఓ యువకుడిని ప్రేమించి పెళ్లి చేసుకుందని ఆగ్రహంతో అన్న చెల్లెలిపై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ అమ్మాయిని అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నాగర్‌కర్నూలు జిల్లా ఆస్పత్రికి తరలించారు. అన్న అఖిల్ పరార్‌లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అచ్చంపేట ఎస్సై రాము తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల
బుధవారం | ఫిబ్రవరి 21, 2024 | www.navatelangana.com

పద్మశ్రీ అవార్డు గ్రహీతకు సన్మానం



నారాయణపేటటౌన్ : పద్మశ్రీ అవార్డు గ్రహిత దాసరి కొండప్పను టీడీపీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా టీడీపీ పార్లమెంటు నియో జకవర్గ ఉపాధ్యక్షులు రాములు యాదవ్ మాట్లాడుతూ వెనకబడిన ప్రాంతమైన దామరగిద్ద నుంచి పద్మశ్రీ అవార్డు కు ఎంపిక కావడం హర్షణీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొండప్పకు పెన్షన్ మంజూరు చేయడం సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మం డల అధ్యక్షులు తిమ్మారెడ్డి, మండల ఉపాధ్యక్షులు విరన్నగౌడ్, ఎం. నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ప్రారంభం



ఊట్కూర్ : మక్తల్ పట్టణంలో తాత్కాలిక భవనంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరగతులను మక్తల్ నియోజవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో వేరే ప్రాంతాలకు వెళ్లి చదువుకునే పరిస్థితి. ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎమ్మెల్యే ప్రారంభించడం పట్ల విద్యార్థులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ , స్థానిక నాయకులు , అభిమానులు, ప్రజలు , విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు కోస్గికి ముఖ్యమంత్రి రాక

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, బహిరంగ సభ.
- 2000 మందితో భారీ బందోబస్తు
- ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



కోస్గి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిసారిగా కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లును నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎస్పీ యోగేష్ గౌతమ్,అదనపు కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్ కుమార్ , వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి సభా ప్రాంగణాలను మంగళవారం పరిశీలించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు గల కాలేజీ గ్రౌండ్ స్థలాన్ని పరిశీలించారు. పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని అందుకు అవసరమైన శిలా ఫలకాలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టాల్స్ ఏర్పాటు పై డీఆర్డీ ఏ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం హెలీప్యాడ్, సభా స్థల ప్రాంగణం వద్ద బారికెడ్స్ ఏర్పాటు, పార్కింగ్ స్థలాలను పరిశీలించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా 2000 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచంద్రనాయక్, తహసీల్దార్ శ్రీనివాసులు, డీఎస్పీ ఎన్. లింగయ్య, కోస్గి సీఐ సోమ నర్సయ్య, ఎస్బీ సీఐ రామ్ లాల్, ఎస్ఐలు శేఖర్ గౌడ్, రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యు అంతరాయం

ఉండవల్లి : ఆయా సబ్ డివిజన్ పరిధిలోని సబ్ స్టేషన్ సెంటర్లో చెట్లు తొలగించే పనులు, ఫీడర్లో మెయింటెనెన్స్ పనులు చేపడు తుం డడంతో బుధవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సబ్ డివిజన్ అధికారి చిన్నమక్బుల్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. శాంతినగర్ సెక్షన్ , ఉండవల్లి సెక్షన్ , ఎర్రవల్లి సెక్షన్ , మానవ పా డు పరిధిలోని సెక్షన్ పరిధిలోని 33 బై 11 కేవీ సబ్ స్టేషన్ లైన్ రామాపురం ఉండవెల్లి మారమునగాల అల్లం పూర్ చౌరస్తా బీచ్పల్లి కోదండపురం ఇటిక్యాల చాగాపూర్ సాతర్ల శాసనూరు ఆర్ గార్లపాడు, జల్లాపురం విద్యుత్ సబ్‌స్టేషన్లు ఆయా 11 కేవీ ఫీడర్లో మెయిం టెనెన్స్ పనులు చేయనున్నట్లు తెలిపారు. పైన తెలిపిన సబ్ స్టేషన్ల పరి ధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ అంతరాయాన్ని రైతులు, విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

25న మెగా ఉచిత వైద్య శిబిరం

ఊట్కూర్ : గీత హాస్పిటల్ నారాయణ పేట్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 25న ఆదివారం ఉట్కూర్ లోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు విశ్వనాథ్, స్త్రీ వైద్య నిపుణురాలు గీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా హాస్పిటల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరంకు సంబంధించిన కర పత్రా లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ వైద్య శిబి రంలో స్త్రీ సంబదింత వ్యాదులు, జరనరల్ వ్యాదులు, కిడ్నీ మూత్రంలో కిడ్ని స్టోన్స్ మంట, మగ వారిలో నరాల బలహీనత తదితర వ్యాధులతో పాటు ఉచి తంగా రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ భరత్ రెడ్డి , స్పందన శాంత,తౌసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్‌పై రైతులకు అవగాహన



గట్టు : మండలంలోని ఆరగిద్ద గ్రామంలో మంగళవారం పీఎం కిసాన్‌కు సంబంధించి రైతులకు జిల్లా డీఏఓ గోవింద్ నాయక్ అవగాహన కల్పించారు. ఎన్ పీసీఐ పోస్ట్ ఆఫీస్ అకౌంట్స్ ఓపెన్ చేసుకోవాలని రైతులకు సూచించారు. పోస్టల్ డిపార్ట్మెంట్ అఫైట్ ఇన్సూరెన్స్ పాలసీపై వివరించారు. బ్యాంకు అకౌంట్‌కు ఆధార్ లింకు లేనివారు ఎన్ పీ సీఐ అకౌంట్ మీ దగ్గర్లోని పోస్ట్ ఆఫీస్ లో ఈ అకౌంట్ తీసుకున్నవాళ్ళకు మాత్రమే పీఎం కిసాన్ అమౌంట్ జమ చేయబడుతుందని తెలిపారు. ఈ అవకాశం చివరితేది 22-02-2024 ఉందని, ఈ అవకాశాన్ని గట్టు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఏడీఏ సంగీత లక్ష్మి ,హనుమంత్ రెడ్డి, ఏఈఓ తిరుమలేష్ , పోస్టల్ డిపార్ట్మెంట్ మేనేజర్ సత్య ప్రియ, సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులుపాల్గొన్నారు.

ఘనంగా మెట్లపూజ

గట్టు : మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో కాంగ్రెస్ కేకేసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు ఆధ్వర్యంలో గ్రామంలోని రామలింగేశ్వర దేవస్థానంలో శివస్వాములు మెట్లపూజ, భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, మెట్లపూజ లో శివ స్వాములతో రవి నాయుడు పాల్గొని, శివయ్యకు పలు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు, తెల్లవారుజామున 3 గంటలకు రామలింగేశ్వర దేవస్థానం నందు తుమ్మలపల్లి రవి నాయుడు దంపతులు రుద్రాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కేకేసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ శివుని ఆశీస్సులతో మండల, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలకు తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండల శివ స్వాములు, భక్తాదులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



విద్యార్థులు చదువులో రాణించాలి : కలెక్టర్

- ఆకస్మికంగా పాఠశాలల తనిఖీ

గట్టు : విద్యార్థులు చదువులో రాణించాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అన్నారు. మంగళవారం గట్టు మండలంలోని చాగదోన, మాచర్ల జెడ్పీ హైస్కూల్, గట్టు బాలికల గురుకుల పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు. చాగదోన జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులను పాఠాలు చదవమని ఆదేశించగా కొంతమంది విద్యార్థులు చదవలేక తడబడటంతో కలెక్టర్ ఉపాధ్యాయులను పిలిచి బోధన ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. పాఠశాలలో అన్ని వసతులు ఉన్న విద్యార్థులకు ఎందుకు చదవలేక పోతున్నారని ప్రశ్నించారు. కొంతమంది విద్యార్థులు డ్రాప్ ఔట్స్ అవుతూ పాఠశాలలకు రాలేదని ఉపాధ్యాయులు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పొలం పనులకు తీసుకువెళ్లి వారిని బడికి పంపకుండా చేస్తున్నారని ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి రానున్న 18 రోజులైనా పాఠశాలకు పంపేలా చర్యలు తీసుకోవాలని హెడ్మాస్టర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులను మూడు గ్రేడ్లుగా విభజించి వారికి విద్యా బోధన చేయాలన్నారు. గత ఏడాది పదవ తరగతిలో జిల్లాలోని ఫలితాలలో చివరి స్థానం ఉన్నదని, ఈ సారి వంద శాతం ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. వచ్చే సంవత్సరం విద్యార్థులకు స్ఫూర్తి పొందేలా పదవ తరగతిలో ఉన్న 34 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యం ఏర్పాటు చేసుకుని చదవాలని, అప్పుడే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అన్నారు. ప్రభుత్వం ఉచితంగా హాస్టల్‌వసతి, పుస్తకాలు, యూనిఫామ్, పాఠశాలలో ఫర్నిచర్, తదితర సదుపాయాలు కల్పించిందని తెలిపారు. వచ్చే నెలలో పదవ తరగతి పరీక్షలు ఉన్నందున వచ్చే 18 రోజులైనా ప్రతి విద్యార్థి పాఠశాలకు హాజరు కావాలని, పదవ తరగతిలో 9.5 సి-జీపీఏ సాధించాలని అన్నారు. స్మార్ట్ క్లాసులు సందర్శించి విద్యార్థుల ద్వారా ప్రశ్నలు రాబట్టారు. అనంతరం మాచర్ల జెడ్పీ హైస్కూల్ సందర్శించి పదవ తరగతిలో విద్యార్థుల బోధనాభ్యాసాన్ని పరిశీలించారు. పాఠశాలలో 51 మంది పదవ తరగతి చదువుతున్నారని అందరూ ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఇక్కడ కలెక్టర్ సుమారు పదిమందికి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న విద్యార్థులు, తెలుగు మీడియం చదువుతున్న విద్యార్థులను ఇంగ్లీష్ పుస్తకంలో చదవమని చెప్పగా అందులో ఇద్దరు మాత్రమే చక్కగా చదివారు మిగతా వారెవరుచదవలేదు.. వీరందరూ ఎందుకు చదవడం లేదో అర్థంకావడం లేదన్నారు.పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు 18 మంది పాఠశాలకు హాజరు కాలేదు. కొందరు వలసలకు వెళ్లారని, మరికొందరు పొలం పనులకు వెళుతున్నారని ఉపాధ్యాయులు కలెక్టర్‌కు వివరి ంచారు. కలెక్టర్ వారిని వెంటనే పాఠశాలకు తీసుకొచ్చే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు. మే నెలలో వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం గట్టు బాలికల గురు కుల పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేసి పదవ తరగతి విద్యా ర్థులతో మాట్లాడారు. పదిలో వందశాతం ఫలితాలు సాధిం చాలని ఆదేశి ంచారు. అభ్యాస దీపిక ఫాలో అవుతున్నారని ఉపాధ్యాయులు కలెక్టర్‌కు తెలిపారు. ఉదయం, సాయంత్రం రాత్రి స్టడీ అవర్స్ ఉంటాయని, ప్రతివారం స్లిప్ టెస్ట్ ,రీజనల్ గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తామని కలెక్టర్‌కు వివరించారు. గత ఏడాది 98.5 ఫలితాలు సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్‌కు విద్యార్థినులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఇంచార్జ్ ఇందిర, తహసీల్దార్ సరిత రాణి, ఎంపీపీ విజయ్ కుమార్, ప్రత్యేక అధికారి ప్రియాంక, ఎంపీడీవో చెన్నయ్య, పాఠశాల హెడ్మాస్టర్లు ఖాజా, నరసింహులు, ఎంఈఓ కొండారెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్ ఫ్లోరెన్స్ రాణి, జిల్లా కోఆర్డినేటర్ రఘు, ప్రిన్సిపాల్ వాణి , ఎం వీ ఆర్ ఫౌండేషన సాయికుమార్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





వందశాతం ఉత్తీర్ణత సాధించాలి : ఎంఈఓ

ఉండవల్లి : పదో తరగతితో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని మండల విద్యాధికారి శివ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తక్కశిల,పుల్లూరు ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ విద్యా బోధనలను పరిశీలించారు. విద్యార్థులతో చదివించి పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం నాణ్యతగా ఉండాలని, కూరగాయలు, గుడ్లు విద్యార్థులకు అందించాలని సూచించారు. ఉదయం అల్పాహారం ఇవ్వా లని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలంలోని లింగంపల్లి గ్రామంలో మంగళవారం నుంచి రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఐదు మంగళ వారాలపాటు జరిగే ఉత్సవాలలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడ మొదటి మంగళవారం జాతరకు భక్తులు పోటెత్తారు. రేణుక ఎల్లమ్మ అమ్మవారికి నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. బైండ్లోలు సాయమ్మ నోటికి తాళం వేసి వేపాకులతో పుట్టం కట్టి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. అమ్మవారికి పెద్ద పొలం కుండా నువ్వు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి జాతర ఉత్సవాలను ప్రారంభించారు. భక్తులు తమ యొక్క ముక్కుబళ్లను చెల్లించుకున్నారు.

ఘనంగా జములమ్మ, ఎల్లమ్మ జాతర

ఊట్కూర్ : మండలకేంద్రమైన ఉట్కూర్‌లో మంగళవారం జమ్ములమ్మ , ఎల్లమ్మ జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. భక్తులు బోనాలతో ఆల యానికి చేరుకొని తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భక్తులు వేడుకున్నారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా అధ్యక్షుడు కే. తిప్పన్న



గట్టు : ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే. తిప్పన్న అన్నారు. టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులచే సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తొప్పెట్ల,మొరుసు పాఠశాలలో జిల్లా అధ్యక్షుడు కే.తిపన్న మాట్లాడుతూ 317 జీవో సమస్యను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని,ట్రాన్స్ఫర్లు, ప్రమోషన్ షెడ్యూల్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెండవ రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే. గోపాల్ , జిల్లా ఉపాధ్యక్షుడు డీ. రమేష్ , జిల్లా కార్యదర్శులు పీ. హుసేన్ , చంద్రకాంత్ , రమణ, మండల బాధ్యులు రామాంజనేయులు , సీ.రాముడు , జీ. బయన్న తదితరులు పాల్గొన్నారు.

అప్‌గ్రేడ్ ఉత్తర్వులు అందజేత



ఊట్కూర్ : మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మినీ అంగన్వాడీ సెంటర్స్ అప్‌గ్రేడ్ నియామక ఉత్తర్వులను అంగన్వాడీ నిర్వహకులకు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడీ టీచర్స్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలి

- ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవీందర్



ఉండవల్లి : నీటిని క్లోరినేషన్ చేసి ప్రజలకు సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవీందర్ అన్నారు. మంగళవారం ఉండవల్లి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు వాటర్ మెన్లతో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ. నీ టిని కొరోస్కోప్ ద్వారా పరీక్షించి 0.5 టి పి యం ఉండేటట్లు చూడా లన్నారు. ఎండాకాలం , వర్షాకాలంలో నీరు కాలుష్యం అయ్యే పరిస్థితులు ఉంటాయని, అందుకు పరీక్షించి నీటిని సరఫరా చేయాలని , లేనియెడల ప్రజలు చర్మ వ్యాధులు, వాంతులు , విరేచనాలు, టైఫాయిడ్ తదితర రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు. గ్రామాల్లోని పదివేల లీటర్ల ట్యాంకుల్లో 40 గ్రాముల బ్లీచింగ్ పౌడర్ కలిపి పరీక్షించిన అనంతరం సరఫరా చేయాలని సూచిం చారు. నెలలో నాలుగుసార్లు ట్యాంకర్ల శుభ్రత, నీటి పరీక్షలు వంటివి చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ పరిధిలో రిజిస్టర్ నమోదు చేసి పూర్తి వివరాలు పొందుపరిచి ఉన్నతాధికారుల పర్య వేక్షణలో పరిశీలించే అవకాశం ఉంటుందని, తప్ప కుండా బాధ్యతతో తగు చర్యలు తీసుకోవాలని కో రారు. గ్రామ పంచాయతీలోని నూతన కనెక్షన్‌కు పంచాయతీ కార్యదర్శ బాధ్యత వహించాలన్నారు. లీకేజీలు, నీటి సరఫరా లో అంతరాయం తదితర వాటిని స్థానిక అధికారులు చూడాలని తెలిపారు. అలాగే మానవపాడు మండల పరిషత్ కార్యాల యంలో నీటి శుద్ధిపై పంచాయతీ కార్యదర్శులు వాటర్‌మెన్లకు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాఘవేంద్ర మాట్లా డుతూ గ్రామాల్లోనూ శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలని అన్నారు.ఎండాకాలం, వానకాలంలో బ్యాక్టీరియా నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ అవగా హన కలిగి ఉండాలని,ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు.. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలోని అధికారులకు అవగాహన చేపడు తున్నట్లు తెలి పారు. ఆయా కార్యక్రమాల్లో రఘురాం రెడ్డి, పంచాయతీ అధికారి పద్మావ తమ్మ , వాటర్‌మెన్లు, కార్యదర్శులు, సూపరింటెండెంట్ రామ కృష్ణ, పంచాయతీ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

లింగారెడ్డి పార్థీవ దేహానికి నివాళి



ఊట్కూర్ : మక్తల్ మండలంలోని చిన్న గోపులాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లింగారెడ్డి పార్థీవ దేహానికి మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. ఎమ్మెల్యే వెంబడి మక్తల్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి , నాయకులు కట్ట సురేష్ , పరేవుల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

దరూర్ తహసీల్దార్‌గా కే. వెంకట్రావు



ధరూరు : ధరూర్ తహసీల్దార్‌గా కే వెంకట్రావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆయన్ని ఘనంగా సన్మానించారు. ప్రస్తుతం ఆయన ఉండవల్లి నుంచి ధరూర్‌కు తహసీల్దార్‌గా రావడంతో సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగేష్ , ఆర్ ఐ లతీపు , శీను , యు. రాములు , కంప్యూటర్ లక్ష్మన్న , రమేషు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి సిబ్బంది వేతనాలు చెల్లించాలి

ఉండవల్లి : గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే సిబ్బంది కోరారు. మూడు నెలలుగా జీతాలు అందకపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలో కూలీలకు ఉపాధి పనులు కల్పిస్తూ విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ కుటుంబాల గడపడం కష్టంగా మారిందని వారు ఆవేదన చెందారు. చాలీచాలక జీతాలతో కుటుంబాలు పోషించడం కష్టంగా మారిందని ఇప్పటికైనా ఉన్నత అధికారులు ప్రభుత్వం స్పందించి వెంటనే జీతాలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.